Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 19 ఆదివారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 116 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి

● కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి
● డేటా పేరుతో కోతలు విధించడం సరికాదు
● బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):

వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు.



మిగతా2లో

## ఢిల్లీలోని అద్దెవారికి తాగునీరు, విద్యుత్ ఉచితం : కేజ్రీవాల్

న్యూఢిల్లీ, జనవరి 18 (తెలంగాణ వీణ):

దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరో ఎన్నికల హామీ ప్రకటించారు. ఢిల్లీలో నివసించే అద్దెదారులకు విద్యుత్, తాగు నీరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'మేం ఢిల్లీ నివాసితులకు ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీరు అందించాం. అయితే అద్దెదారులకు ఈ ప్రయోజనాలు లభించకపోవడం దురదృష్టకరం. ఎన్నికల తర్వాత మా ప్రభుత్వం ఏర్పడితే, అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, తాగు నీరు అందించే వ్యవస్థను ప్రవేశపెడతాం' అని అన్నారు. కాగా, ఢిల్లీలో నివసిస్తున్న చాలా మంది అద్దెదారులు పూర్వాం చల్‌కు చెందినవారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. వారిలో చాలా మంది చాలా పేదవారని చెప్పారు. వారు ఎలాంటి సబ్సిడీలు పొందలేక ఆర్థిక ఇబ్బందులను ఎదు ర్కొంటు న్నారని అన్నారు. దీనిని పరిష్క రించడానికి తాము ప్రయత్నిస్తామని కేజ్రీవాల్ తెలిపారు. మళ్ళీ అధికారంలోకి వస్తే ఢిల్లీలోని ఇంటి అద్దెదారులకు కూడా ఉచిత విద్యుత్, ఉచిత తాగు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. అయితే ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావాలని ఆప్ ఆశిస్తున్నది.



# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

➤మరింత సరళతరంగా ఉండేలా చర్యలు
➤పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ
➤కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

న్యూఢిల్లీ,జనవరి18(తెలంగాణ వీణ):

కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్స్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

## తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి

రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):

తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు ంసమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

## సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2 లో



## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు

మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):



రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.



## లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే

2లో

▶▶ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి
▶▶వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
▶▶బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

## కుంభమేళాలలో జనసందోహం



పుణ్యస్నానం ఆచరించిన రాజనాథ్ సింగ్

2లో



## సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

2 లో

మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ

తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ

మొదటి పేజీ తరువాయి

# కుంభమేళాలలో జనసందోహం

ప్రయాగ్‌రాజ్,జనవరి18(తెలంగాణ వీణ):

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న 'మహాకుంభ్ మేళా'లో జనసందోహం పెరుగుతోంది. ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. సాధులు, సంతులు, విదేశీ భక్తులు భారీగా తరలి వస్తున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారంనాడు కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమమైన త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. గంగా హారతిలో పాల్గొన్నారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న ఈ మహోత్సవంలో ఇంతవరకూ దేశ, విదేశాలకు చెందిన 7.3 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.మహాకుంభోత్సవం పాల్గొనడం భగవంతుడు తనకు ఇచ్చిన అవకాశం భావిస్తున్నట్టు రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'భగవంతుడు నాకీ మహదవకాశం ఇచ్చారు. ఈరోజు సంగమంలో స్నానం చేశాను. జీవితం ధన్యమైందని అనిపించింది. సనానత ధర్మ ఆధ్యాత్మిక అనుభవానికి, భారతీయ సంస్కృతికి ప్రతీక ఈ ఉత్సవం. సామాజిక సామరస్యత, సనాతన ధర్మ ఆధ్యాత్మికత, శాస్త్రీయతలను గంగా, యమునా, సరస్వతి సంగమం చాటుచెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా విశేషంగా పాల్గొంటున్న ఈ అతిపెద్ద ఉత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను అభినందించి తీరాలి. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు' అని ఆయన చెప్పారు.÷ాజ్‌నాథ్ సింగ్ వెంట బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది, పలువురుపార్టీ నేతలు మహాకుంభ్‌లో పాల్గొన్నారు. ఈ మహోత్సవాలకు 45 కోట్ల మంది వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనాగా ఉంది. తొల రెండు రోజుల్లో 5.20 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు.

మొదటి పేజీ తరువాయి

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

మొదటి పేజీ తరువాయి

# కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి

ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు.సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్‌రావు అన్నారు. మీరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలు కూడా వ్యవసాయ కూలీలే కదా.. వారికి భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కోటి మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణ కూలీలకు కూడా భరోసా అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు ముందే ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తిరుమలలో వరుస దుర్ఘటనలపై కేంద్రం దృష్టి

## క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ సెక్రటరీ రాక

తిరుమల,జనవరి18(తెలంగాణ వీణ):

కొన్ని రోజులుగా తిరుమలలో జరుగుతున్న వరస ఘటనలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈనెల 8న తిరుపతి తొక్కిసలాట,13న లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాద ఘటనలపై టీటీడీ నుంచి కేంద్ర హోంశాఖ నివేదిక కోరింది. క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ ని పంపుతున్నట్లు తెలిపింది. మరో రెండ్రోజుల్లో తిరుమలకు సంజీవ్ కుమార్ జిందాల్ రానున్నారు. అక్కడ పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. టీటీడీ చరిత్రలో ఇలాంటి ఘటనలపై మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. దీంతో ఏం జరుగుతుందోనని టీటీడీ అధికారుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. కాగా, ఈనెల 8న తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. లక్షల్లో భక్తులు రావడంతో టోకెన్లు ముందుగానే ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. అయితే క్యూలైన్లలో ఒకేసారి భక్తులను వదిలిపెట్టడంతో పెద్దఎత్తున తొక్కిసలాట జరిగింది. దీంతో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఆరుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులు, గాయపడిన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. కాగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

మొదటి పేజీ తరువాయి

# సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):

ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.÷లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్టాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

## షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల

న్యూఢిల్లీ,జనవరి18(తెలంగాణ వీణ):

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

# ముడా కుంభకోణం కేసు

## సిద్దరమాయ్య ఆస్తులకు ఇడి అటాచ్

న్యూఢిల్లీ,జనవరి18(తెలంగాణ వీణ):

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఈడి దాడికి దిగింది. సిద్ధరామయ్య, ఇతరులకు చెందిన దాదాపు రూ.300 కోట్ల విలువైన 140 యూనిట్లకు పైగా స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడి తెలిపింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపుల్లో జరిగిన అవతవకలపై మనీలాండరింగ్ విచారణలో భాగంగా శు క్రవారం అర్ధరాత్రి ఈడి దాడికి దిగడం గమనార్హం. స్వాధీనం చేసుకున్న ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న వివధ వ్యక్తుల పేరిట రిజిస్టర్ అయినట్లు ఈడి ఓ ప్రకటనలో తెలిపింది.

మొదటి పేజీ తరువాయి

# లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే

హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్‌ఎస్‌ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్నే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జనవరి 18 (తెలంగాణ వీణ):

ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలాగైతే మోసం చేశారో అలాగే ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అకస్మాత్తుగా చెత్తలారీలో మంటలు..దగ్ధం

మేడ్చల్ మల్కాజ్ గిరి,జనవరి18(తెలంగాణ వీణ):

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో దమ్మాయి గూడలో చెత్త లారీ పూర్తిగా దగ్ధం అయ్యింది. డంపింగ్ యార్డుకు వెళ్తుండగా అహ్మద్ గూడ సాయిబాబా ఆలయం దగ్గరకు రాగానే లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చెత్త లారీలోనీ సెల్ఫ్ మోటార్ లో మంటలు రావడంతో డ్రైవర్ సతీష్ లారీని పక్కకు ఆపేశారు.మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు కానీ ఒక్కసారిగా మంటలు రావడంతో బయంతో డ్రైవర్ దూరం వెళ్లాడు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు,÷ర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ఈ ఘటనలో లారీ పూర్తిగా దగ్ధమయ్యింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు

## గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):



పంచాయతీ కార్మికుల వేతనాలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేత, శాసనసభ్యుడు హరీష్ రావుకి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. 2023 మార్చి 13న కలెక్టరేట్ల ముందు వంటా వార్పు చేపట్టి నిరసన తెలిపిన వార్త కథనాలను మరిచారా? అని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఆయన ఆర్ధిక మంత్రిగా ఉన్నప్పుడే నెలల తరబడి జీతాలు రాక పంచాయతీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు జీతాలు ఇవ్వకుండా అవస్థలకు గురి చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం వల్ల ప్రయోజనం శూన్యమని అన్నారు. పంచాయతీ కార్మికులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల వంటి వేల మంది చిరు ఉద్యోగులను కనీసం మీ ప్రభుత్వం గుర్తించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను మేము సరిదిద్దుతున్నాం, మీ హయాంలో అన్యాయానికి గురైన వర్గాలను ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేస్తున్నామని గట్టిగా బదులిచ్చారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని రూపొందించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఇకపై 92 వేల మంది పంచాయతీ స్థాయి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు తరహాలోనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆమె హితవు పలికారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# సీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో నోవాటియా-2025







**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా:**

పోషకాహారం, ఆహ్లాదకరమైన వాతవరణంతో సంపూర్ణ ఆరోగ్యమని డీఎంహెచ్ వో డాక్టర్ టి. రఘునాథ్ స్వామి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ లోని సీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో శనివారం నోవాటియా - 2025 పేరుతో ట్రెడిషనల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎంహెచ్వో ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజానికి ఉపయోగదాయమైన ప్రయోగాలు, ఉత్పాదనలపై దృష్టి సారించాలన్నారు. మన సంస్కృతి సంప్రదాయాల్లో పండగలు ఎంతో ప్రధానమైనవన్నారు. ఏఏ సమయాల్లో, వాతవరణాల్లో ఎలాంటి ఆహార పదార్థాలు, దుస్తులు దరిస్తే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే పండగలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు, పోషకాహారం, ఆహ్లాదకరమైన వాతవరణం అవసరం అన్నారు. అనంతరం దేశంలోని వివిధ రాష్ట్రాల పండుగలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రత్యేకతలను విద్యార్థులు కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. ఫ్రెషర్స్ లో విద్యార్థులు స్కిట్స్, డాన్సతో అలరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సి.గోపాల్రెడ్డి, కార్యదర్శి సి. వసంతలత, సీఈవో సీ. అభినవరెడ్డి, మేనేజ్మెంట్ సభ్యులు సీ.ఐశ్వర్య, సీ. అభినర్రెడ్డి, డీన్ వెంకట రమణయ్య, డైరెక్టర్ డాక్టర్ అలీ బేగ్, సూపరిటిండెంట్ డాక్టర్ బీఎన్.రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ కృష్ణ, మేనేజర్ జే.దుర్గా ప్రసాద్రెడ్డి, ఏవో పూర్ణచంద్రరావు, విద్యార్థులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

## : ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా :**

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్పేట మండలం మజీద్పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని శంకరమ్మ ఆనారోగ్యంతో బాధపడుతు ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. మంజూరి అయిన రూ.52500ల చెక్కును శనివారం ఆమే కుమారుడు బిక్షపతిగౌడ్కు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అబ్బగౌని శ్రీకాంత్ గౌడ్, వెంకటయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# జగ్గంగూడలోని డిసెబుల్ ఫర్ హెూమ్ లో అన్నదానం..

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా :**



మేడ్చల్ నియెజకవర్గ కిసర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొల్ల క్రీష్ణ యాదవ్ కూమారుడు కొల్ల నరేష్ యాదవ్ ప్రదమా వర్దంతి సందర్భంగా మూడుచింతలపల్లి మండలం జగ్గన్ గూడ గ్రామంలోని డిసెబుల్ ఫర్ హెూమ్ ఆశ్రమంలో 300 మందికి అన్నదానంచేసారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా లిమేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కట్ కమిటి ఛైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ విచ్చేసి ప్రారంభించారు. మేడ్చల్ కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు(చాప రాజు), మల్లేష్ గౌడ్, నవిణ్, కుటుంబ సబ్యులు శంకరమ్మ వాసవి తదితరులు పాల్గొన్నారు

# మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

## ఓయూ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు-కొమ్ము శేఖర్ మాదిగ

## ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పైన భౌతికంగా, వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలని ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఎంఎస్ఎఫ్,ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ పైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులలాగా మాల మహానాడు నాయకుడు మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈ దేశం నుండి బహిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను, ప్రజాస్వామ్య వాదులను తప్పుబడుతూ మాట్లాడడంపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది.ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత




వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇలా రెచ్చగొడుతూ ఉన్మాదంతో మాట్లాడే వారిని సభ్య సమాజం గమనిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో.. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరపు శ్రీనివాస్ మాదిగ, అజిత్ కళ్యాణ్ వాల్మీకి, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నాపాల శ్రీనివాస్ మాదిగ,ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,జమ్మిశేడు మహేష్ మాదిగ,అనీల్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా చేగుంట మండల్ వడియారం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**తెలంగాణ వీణ, చేగుంట**

ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు, చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులకు విద్యాబోధన చేశారు 10వ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించి పలు ప్రశ్నలను అడిగి వారితో సమాధానాలు రాబట్టారు విద్యార్థులు సరి అయిన సమాధానాలు తెలపడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాలలోని వంటగదిని పరిశీలించి స్టోర్ రూమ్ లో ఉన్న నిత్యవసర సరుకులను ఆయన పరిశీలించారు, వంట పాత్రను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా కడిగి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించే ముందు నిర్వాహకులు చేతులను పరిశుభ్రంగా కడుక్కొని వడ్డించాలని ఆయన వంట నిర్వాహకులకు సూచించారు, సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందచేసిన కంప్యూటర్ డిజిటల్ ల్యాబ్ ను ఆయన పరిశీలించారు, అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి విద్యార్థుల హాజరు శాతం మరింత పెరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పాఠశాలలకు తప్పనిసరిగా హాజరుకావాలని విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షల దగ్గర పడుతునందున విద్యార్థులకు ఎలాంటి ఇంటి పనులు చెప్పకుండా వారిని సక్రమంగా పాఠశాలలకు పంపే విధంగా చూసుకోవాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యాబోధన అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు






# నాగారంలో ఘనంగా ఎన్టీరామారావు వర్ధంతి...

**తెలంగాణవీణ, కీసర**

సామాజిక న్యాయం ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతం పై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని మేడ్చల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు కొండ జంగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్టీ రామారావు ఎంతో కృషి చేశారని తెలుగువారి ఆత్మగౌరవం కాపాడిన వ్యక్తి నందమూరి తారక రామారావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు ,మల్లేష్ యాదవ్, నాయకులు రాములుయాదవ్, రుద్రగోని రామచందర్ గౌడ్, నిరుగొండ సతీష్ బాబు, శివానంద్ ,కొండ సుజాత, ఉమాశంకర్ గౌడ్, అన్నం రాజు శ్రీనివాస్, సాయి నాగార్జున, సాయి గౌడ్, రంగారావు కౌన్సిలర్ వెంకటరెడ్డి , మాదిరెడ్డి యాదిరెడ్డి ,శ్రీరాములు , సాంబమూర్తి గౌడ్ , ఉత్తిష్ణ కోటేశ్వరరావు, రామయ్య , బ్రహ్మం చౌదరి, సదాతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎదురెదురుగా ఢీకొన్న కార్లు ..ఒకరి మృతి

**అచ్చంపేట,జనవరి18(తెలంగాణ వీణ):**

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో శనివారం రెండు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఒక చోట మూడు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. మరో ఘటనలో ఆర్టీసీ బస్సు ఘాట్రోడ్డుపై అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది.అచ్చంపేట మండలంలోని హాజీపూర్ సమీపంలో శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై శనివారం మూడు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం వారిని హైదరాబాద్కు తరలించారు. అచ్చంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ లో ప్రోటోకాల్ వివాదం

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట, నర్సింగ్ మండలాల ఉన్న 80 మంది కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను జిల్లా ఇంచార్జ్,దేవాదాయ, అడవి శాఖ, పర్యాటక మంత్రి వర్యులుశ్రీమతి శ్రీ కొండ సురేఖ,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులు చెక్కులు పంపిణీ చేశారు, అనంతరం స్టేజిపై ప్రోటోకాల్ వివాదం నేలుకుంది, వేదికపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వెదిక పైన కూర్చోడంతో ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు, అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర రాజకీయలు చేస్తే సహించేది లేదు నేను దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం జిల్లా ఇంచార్జ మంత్రి వర్యులతో నిధులు తెచ్చి అభివృద్ధి చేసుతున్న అని అన్నారు, ఇరు పార్టీల మధ్య తోపులాట, నినాదాలు, తో మారుమోగినాయి, చివరికి పోలీస్ లు జోక్యం చేసుకొని ఇరు వర్గాలను శాంతింప చేశారు





## ఎన్టీఆర్ 29వ వర్ధంతి ....

**తెలంగాణవీణ , మల్లాపూర్**


తెలుగువాడి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని పలువురు వక్తలు కొనియాడారు. మహా నాయకుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డా. పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని మల్లాపూర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళర్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు సుర్ణం రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విష్ణు, నరేందర్, శివరాం, ప్రసాద్, గుజ్జ శీను ,అంకుష్ భాయ్ , మధుసూదన్, శ్రీనివాస్, గున్న గణేష్, శ్రీధర్లు పాల్గొన్నారు.



## గొరిగే నరసింహ తల్లి దశ దిన కర్మలకు హాజరైన కార్పొరేటర్లు..

**తెలంగాణ వీణ/నాచారం:**

కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నరసింహ కురుమ తల్లి దశ దిన కర్మలకు కార్పొరేటర్ కొడే పోచయ్య, కార్పొరేటర్ భింగి జంగయ్య హాజరై ఆయనను పరామర్శించి నివాళులర్పించారు. కురుమ యువ చైతన్య సమితి ఉపాధ్యక్షుడు గుండె వెంకటేష్, కోఆర్డినేటర్ కనుగంటి వెంకటేష్, మునుగోడు ఇంచార్జ్ మందుల సత్యం, మేడిపల్లి మండల అధ్యక్షుడు సురేందర్, చెంగిచెర్ల కురుమ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల పర్వతాలు కురుమ, ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు శ్రీశైలం కురుమ, చండీశ్వర కురుమ సంఘం అధ్యక్షులు జోగు సోమయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించి ఆయనను పరామర్శించారు.





# పేదరిక నిర్మూలనలో వనరుల వృద్ధే కీలకం

## రాజకీయ ప్రయోజనాల కోసమే ఉచితాలు

## సంక్షేమం- సమగ్రాభివృద్దే పాలకుల లక్ష్యం కావాలి

తెలంగాణలో మొత్తం జనాభా 3 కోట్ల 83 లక్షలు. రాష్ట్రంలో మొత్తం కుటుంబాల సంఖ్యకోటి 17 లక్షల 44 వేల 954. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అమలులో ఉన్న రేషన్ కార్డుల సంఖ్య 89 లక్షల 21 వేల 907. అందులో లబ్దిపొందుతున్న వారి సంఖ్య 2 కోట్ల 70 లక్షల మంది. బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ కారణాలతో 2014 తర్వత 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులను రద్దు చేసింది.ఇక పోతే నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం గత పదేళ్ల కాలంలో తెలంగాణలో పేదరికం తగ్గింది. 2015 %-% 16 లో రాష్ట్రంలో పేదరికం నిష్పత్తి 13.18 శాతం.2019 %-% 21 నాటికి పేదరికం 5.88 శాతానికి తగ్గింది.అదే 2022 %-% 23 ఆర్దిక సంవత్సరాంతానికి తెలంగాణలో పేదరికం కేవలం 3.76 శాతంగానే నమోదయింది. 2015 -2016 , 2019 %-% 2021 గణాంకాలను పరిగణలోకి తీసుకొని 2022 %-% 2023 లో పేదరికం 3.76 శాతంగా ఉంటుందని అంచనా వేసినట్లు నీతి ఆయోగ్ పేర్కొంది.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డుల జారీకి తెరలేపింది. ప్రాథమిక అంచనా ప్రకారం కొత్తగా 6 లక్షల 68 వేల 309 కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు జారీ చేయవలసి ఉంటుందని పౌరసరఫరాల సంస్థ అంచనా వేసింది. ఈ మేరకు కార్డులు జారీ చేసిన పక్షంలో 11 లక్షల 65 వేల 052 మంది లబ్దిపొందుతారని భావస్తుంది. ఇప్పటికే లబ్ది పొందుతున్న వారితో కలిపితే తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారుల సంఖ్య 2 కోట్ల 85 లక్షల వరకు ఉంటుంది. అంటే మొత్తం రాష్ట్ర జనాభ 3 కోట్ల 83 లక్షల మందిలో 2 కోట్ల 85 వేల తెల్ల రేషన్ కార్డుతో ప్రయోజనం పొందడానికి అర్హులుగా గుర్తించడం జరుగుతుంది.తెలంగాణలో పేదరికానికి, పేదల కోసం ఇచ్చే తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుల సంఖ్యకు పొంతన ఉండటం లేదు. ఉచితాలు, ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాల పొందాలనుకుంటున్న వారు రాష్ట్ర జనాభాలో 80 శాతానికి పైగా ఉన్నందుననే రేషన్ కార్డులకు డిమాండ్ ఏర్పడుతుంది. రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, పది లక్షల వరకు ఆరోగ్య శ్రీ వర్తింపు, ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతో కొత్తగా రేషన్ కార్డుల జారీకి డిమాండ్ పెరుగుతోంది. ఇక మీదట రేషన్ కార్డులపై సన్న బియ్యం సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు రేషన్ కార్డు కోసం ఆశపడుతున్నారు. బహిరంగ మార్కెట్ లో సన్న రకం బియ్యం కిలో 50 నుండి 56 రూపాయల వరకు ఉండటంతో పట్టణ వాసులు, మధ్య తరగతి వర్గాలు రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకోవాలని ఆలోచిస్తున్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాలకు తెల్ల రేషన్ కార్డుదారులను అర్హులుగా గుర్తించడంతో కూడా రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది.బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ కారణాలతో 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులను రద్దు చేసింది.అందులో 2 లక్షలకు పైగా రేషన్ కార్డుదారులు తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారు. బ్రతుకు దెరువు కోసం కారు కొన్న వారికి, ద్విచక్రంవాహనం కలిగి ఉన్న వారికి ఉన్న రేషన్ కార్డులను ప్రభుత్వం తొలగించింది.హైదరాబాద్ లో టాక్సిలు నడుపుతున్న అనేక మందిఈ విధంగా రేషన్ కార్డులను కోల్పోయారు. అల్పాదాయ వర్గాల్లో అత్యధికులు రేషన్ కార్డుల రద్దు నిర్ణయానికి గురి కావలసి వచ్చింది. వారంతా ఇప్పుడు రేషన్ కార్డులు కావాలని అడుగుతున్నారు.రద్దయిన కార్డులను రెన్యూవల్ చేయాలనే వారి సంఖ్య కూడా లక్షకు పైగానే ఉందని పౌరసరఫరాల సంస్థ పేర్కొనడం గమనార్హం.రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది ఉపాధి అవకాశాలుల సన్నగిల్లుతున్నాయి. పేదల ఆర్దిక పరిస్థితి చిన్నాభిన్నం అవుతుంది.వ్యయం పెరుగుతోంది. ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానం సామాన్య , మధ్యతరగతి వర్గాలను ఆర్థికంగా కృంగదీస్తుంది. ఏది కొనాలన్నా, ఎంత తక్కువ ధర వస్తువు కొనాలన్నా, చివరికి ఆసుపత్రి వైద్యం, నిత్యావసర మందులపై కూడా ప్రభుత్వాలు భారీ మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్నాయి. ఉచితాల పేరుతో పేదలకు ఇచ్చేదానికంటే కూడా రక రకాల పన్నుల రూపంలో



ప్రజల నుండి వసూలు చేస్తున్న పన్నులే అధికమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. పాలకులు సంక్షేమ రాజ్యం స్పూర్తిని విస్మరించి వ్యాపార రాజ్యం విధానాలను ఆచరించడంతో అడుగడుగున పేదలపై భారాలను మోపుతున్నారు. సంపన్నులకు ప్రయోజనాలు కల్పిస్తునే పేదలపై భారాలు మోపడంతో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న పేద కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం చేస్తున్న ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇవ్వక పోవడానికి బహుళ పన్నుల విధానాలే కారణం అని భావన కలుగుతుంది.రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి. పేదరికం, అల్పాదాయ, మధ్యతరగతి వర్గాలకు కార్డులు అందాలి. వారందరికీ సన్న బియ్యం అందాలి. రేషన్ కార్డు ద్వారా పేదల కోసం అమలు జరుపుతున్న అంక్షేమ, అభివృద్ధి పథకాలను వారి చెంతకు చేర్చాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలన్ని రేషన్ కార్డుతో ముడిబడి ఉన్నాయి. అత్యధికుకు రేషన్ కార్డు లేక పోవడంతో ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం లేదు.అల్పాదాయ వర్గాలు పేదరికం %-% మధ్యతరగతి వర్గాల మధ్య నలిగిపోతున్నాయి. స్థిరాస్థులు ఉన్న నగర, పట్టణ వాసులు నెలవారి ఆదాయం లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులను కూడా ప్రభుత్వాలు పరగణలోకి తీసుకోవాలి. ముఖ్యంగా అల్పాదాయ వర్గాల ప్రయోజనాలు పరిరక్షించే విధంగా రేషన్ కార్డుల జారీ పారదర్శకంగా జరగాలి.రాజకీయ పార్టీలకు పేదల ఓట్లే ప్రామాణికం. లక్షలు, కోట్ల రూపాయల ప్రయోజనం పొందుతున్న ఉన్నత వర్గాల ఓట్లతో రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడం లేదన్నది జగమెరిగిన సత్యం. పేదల ఓట్లే గెలుపోటములను నిర్ణయిస్తున్నాయి. అలాంటి పేదలకు పాలకులు ఏదో చేస్తున్నామనే ప్రచారం చేయకుండా నిజంగా పేదరికాన్ని ఏ మేరకు నిర్మూలించగలిగామనే ప్రశ్న వేసుకుంటే రేషన్ కార్డులకు, ఉచితాలకు ప్రజలు ఆశపడే పరిస్థితి ఉండదు. వనరుల వృద్ధి, ఉత్పాదకత, ఉపాధి అవకాశాల పెంపు లాంటి చర్యలు మాత్రమే పేదరికాన్ని నిర్మూలించగలవు. వనరులను వృద్ధి చేసి ప్రతి మనిషికి పని కల్పించిన పక్షంలో ఉచితాల పేరుతో ఖజానాను ఖాళీ చేసే పరిస్థితి ఉత్పన్నం కాబోదు.ప్రజలు సంక్షేమ రాజ్యాన్ని, సమగ్ర ప్రగతిని కోరుకుంటారు. అలాంటి ప్రజల కలలను బాధ్యతగా తీసుకొని నెరవేర్చే విధంగా పాలకులు వ్యవహరించాలని ఆశిద్దాం.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం...

**తెలంగాణవీణ, సికింద్రాబాద్**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం గాంధీ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్టీఆర్ అభిమాన సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, వైఎస్ఆర్సిపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ గుప్తా ఆసుపత్రి వద్ద అన్నార్థులు అన్నదానం చేశారు. లక్షల మందికి ఉపాధి కల్పించి మీరు 29 సంవత్సరాలు దూరమైన అందరి మనసులో గుర్తుంచుకునేలా ఉన్నారనీ, ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరనీయమని కొనియాడారు.





## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులకు నియామకపు పత్రాలను అందజేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందూముల్ల పరమేశ్వర రెడ్డి చేతుల మీదగా ఎస్సీ సెల్ ఉప్పల్ చైర్మన్ రామకృష్ణ ఆద్వర్యం లో నియామక పత్రాలు అందుకున్న నాచారం డివిజన్ ఎస్సీ సెల్ కమిట్ సభ్యులు ప్రెసిడెంట్ బోల్లం నరేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పులా సుజాత,జనరల్ సెక్రటరీ చిలుక నరేష్,జాయింట్ సెక్రటరీ ఎస్ వెంకటేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు.



## భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

### పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్ లో రాహుల్

**పాట్నా,జనవరి18(తెలంగాణ వీణ):**

దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన' సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్షం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷-ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ గా నేతికార్ సురేష్ లాల్

**తెలంగాణ వీణ, హైదరాబాద్ ...**

తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా సికింద్రాబాద్ లాలాపేట్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ కార్యదర్శి, ఏ.. బ్లాక్ అధ్యక్షులు నేతికార్ సురేష్ లాల్ నియమితులయ్యారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ లాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. సురేష్ లాల్ గతంలో ఎన్ఎస్ యూఐ, యువజన కాంగ్రెస్ వంటి పదవుల్లో కొనసాగారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపి. అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలన్నారు.



# చిల్కానగర్ డివిజన్ లో రూ. 55 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : కార్పొరేటర్ బన్నాల





**తెలంగాణ వీణ, ఉప్పల్...**

అభివృద్ధిలో నంబర్ వన్ గా నిలిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని మైనారిటీ, కురుమ మరియు రెడ్డి వైకుంఠధామాలకు సుమారు రూ. 55 లక్షల రూపాయల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిల్కానగర్ డివిజన్ లో నీ అన్ని వైకుంఠధామాలకు నిధులు కేటాయిస్తున్నామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని మైనార్టీ గ్రేవ్ యార్డ్ లో ఉన్న పెద్ద పెద్ద బండరాలను తొలగించుటకు, కురుమ కులస్తుల వైకుంఠధామంలో మోడరన్ టాయిలెట్స్, ప్రహరీ గోడ పనులకు మరియు రెడ్డి కులస్తుల వైకుంఠధామంలో ప్రహరీ గోడతోపాటు వాచ్మెన్ స్టోర్ రూమ్ వసతుల పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డీఈ. వెన్నెల గౌడ్ , ఏఈ వినీత్ రావు ,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, అశోక్ చారి సుందర్, శ్యామ్,అఫ్సర్ భాయ్ రాజ్యలక్ష్మి, ఆండాలు, సత్యవతి లక్ష్మి శారద, ఉమా, జయమ్మ, మైనారిటీ అధ్యక్షులు అబ్బు బాయ్, మహమూద్, షఫీ, హనీఫ్ గౌస్, మహమ్మద్, తాహిర్, అల్తాఫ్, మజీద్,నజీర్,అలి, మొహమ్మద్ అలీ, హసేన్, అలీముద్దీన్, సదర్లు హనీఫ్, యూసుఫ్, మైనారిటీ గ్రేవీ మజీద్ సదర్లు హనీఫ్, యూసుఫ్, కురుమ సంఘం చలో చిందం వెంకటేష్, బర్ల కృష్ణ, కొంద్రు హనుమంతు, జని రఘు, ఐలయ్య , గౌరిగే ఐలేష్, ఎర్ర శ్రీనివాస్ , బండి చంద్రారెడ్డి , వీర రెడ్డి , సోమ్ రెడ్డి , పంగ మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సాయి రాజ్ రెడ్డి ,పాపి రెడ్డి, మొదలగురు పాల్గొన్నారు.

# మరుపురాని జ్ఞాపకాలు పుస్తకావిష్కరణలో పలువురు వక్తలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**



నారాయణగూడ లో భారత విద్యాసంస్థల అధినేత అయిన వేణుగోపాల్ రెడ్డి కళాశాల ఆవరణలో ప్రొఫెసర్ కుంభం మసూద్ రెడ్డి మరుపురాని జ్ఞాపకాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి వచ్చి పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సభలో ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి విద్యారంగానికి తన పుట్టిన ఊరుకు తెలంగాణకు చేసిన సేవలను పలువురు పలువురు వక్తలు కొనియాడారు ఈ సభకు విచ్చేసిన వారిలో ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం, ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, డాక్టర్ గోరేటి వెంకన్న, కంటారావం మనోహర్ రెడ్డి, ప్రొఫెసర్ తిప్పారెడ్డి, ప్రొఫెసర్ కుంభం పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ కిషోర్ రెడ్డి,ప్రొఫెసర్ ఏబీఎన్ రెడ్డి, తాండూర్ రంగారావు, ఇటుకల పురుషోత్తం, చిర్ర మహేందర్, చిన్న సోమన్న, పరశురాం ,శ్రీరాం శివకుమార్ వంగా ఉపేందర్,బింబు నాని మొదలగువారు పాల్గొన్నారు.

# మాణీకేశ్వరి నగర్లో నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి.

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి వర్యులు కీర్తిశేషులు శ్రీ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాణీకేశ్వరి నగర్ లో ఏర్పాటు చేసిన అన్న ఎన్ టీ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో అలకుంట బుచ్చయ్య ,వరికుప్పల సహదేవా ,గండికోట గిరిబాబు,వి.పవన్ , జి.మహేష్, బి.రాము,ఎ.శ్రీను, లక్ష్మన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బయోటెక్నాలజీలో కిరణ్మయికి డాక్టరేట్

**తెలంగాణ వీణ/ఓయూ:**

కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన జె. కిరణ్మయికి యూనివర్సిటీ నియంత్రణ పరీక్షల అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ను ప్రకటించారు. డాక్టర్ కిరణ్మయి " స్టడీస్ ఆన్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆంటీ మైక్రోబయాల్ యాక్టివిటీ ఆఫ్ ఆక్టినోమైసెట్స్ ఐసోలేటెడ్ రిజోస్ఫియర్ సాయిల్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య పోడేటి శ్రీనివాస్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. జమ్మికుంటకు చెందిన డాక్టర్ కిరణ్మయిని అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.






# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

## మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం

## దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

**హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):**

ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-దర్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

# ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని

## మంచికోసం మైండ్‌సెట్ మార్చుకోవాలన్న చంద్రబాబు

## మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' ప్రారంభం

## లోకేశ్‌ను డిప్యూటి సిఎం చేయాలంటూ శ్రీనివాసరెడ్డి ప్రతిపాదన

**కడప,జనవరి18(తెలంగాణ వీణ):**

ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని చేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న అలవాట్లు త్వరగా పోవు. మంచి అలవాట్లు పాటించేందుకు చాలా సమయం పడుతుంది. చెడు ఆలోచనలు, చెడు పనులు చేయకుండా మన మైండ్‌ను నిత్యం మనమే కంట్రోల్ చేయాలి. ఇల్లు, పరిసరాలు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయి. ఆహ్లాదకర వాతావరణం ఉంటేనే ఏదైనా సాధించగలం. పని ప్రాంతాన్ని కూడా అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు నిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారు. ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పారిశుధ్య సాధన దిశగా దేశ ప్రజలంతా చేతులు కలపాలి. జపాన్‌లో రోడ్లు కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంటాయి. అక్కడ కాగితం కూడా జేబులో పెట్టుకుని ఇంట్లోని చెత్తబుట్టలో వేస్తారు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్తను రోడ్డుపై పోస్తున్నాం. గతంలో ఏ ఊరు వెళ్లినా చెత్తాచెదారం కనిపించేది. గ్రామాల్లో మహిళల పరిస్థితి చూసి ఎంతో బాధపడే వాడిని. ఆరోజుల్లో వంట చేయడం మహిళలకు నరకంగా ఉండేది. దీపం కార్యక్రమం కింద ఆనాడు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆరోజు మేం ఇచ్చిన నివేదిక మేరకు స్వచ్ఛభారత్ కార్పొరేషన్ తెచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం సేవకులుగా పనిచేస్తామని చాలా మంది వచ్చారు. సమాజహితం కోసం కష్టపడేవారిని మనమంతా గుర్తించాలి. మైదుకూరులో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. ఇదిలావుంటే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను పోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్‌ఎ÷-లాంట్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. జనవరి చివరికల్లా వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని, గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని తెలిపారు.



# పాతకార్డులపై అమాత్యుల్లో భయమెందుకు?

## అనర్హులను తొలగించడంలో మీనమేషాలెందుకు

## అర్హులకే కార్డులు అందాలి..బియ్యం ధరలు పెంచాలి

## అప్పడే దుబారాకు కళ్లెం వేయగలం

**హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):**

నకిలీ రేషన్ కార్డులను ఎత్తేయడంలోనూ..బియ్యం ధరలు పెంచడంలోనూ కాంగ్రెస్ ÷-రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. దుబారా తగ్గించుకుంటే తప్ప అప్పులు కట్టలేని దుస్థితి ఉంది. ఈక్రమంలో ఒక్కో పథకాన్ని సమీక్షించుకుని ముందుకు సాగాల్సి ఉంది. కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చే క్రమంలో పాతవి తొలగించడం లేదని పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. పాతకార్డులు తొలగిస్తే ఎక్కడ తమ ఓటుబ్యాంక్ గల్లంతు అవుతుందో అన్న భయం నేతలను వెన్నాడుతోంది. నిజానికి పాత కార్డుల్లో అనర్హులను తొలగించాల్సిందే. దీనికి ధైర్యంగా ప్రకటన చేయాలి. ఇందులో తప్పులేదు. అలాగే అనర్హులకు కార్డులు ఇచ్చి బియ్యం ఇవ్వడం అన్నది దుబారా కిందకే వస్తుంది. అలాగే 2025లో కూడా ఇంకా రూపాయికే కిలో బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా దుర్మార్గమైనదే. ఈ రెంటినీ సమీక్షించకుంటే ఖజానాకు బొక్క పడుతూనే ఉంటుంది. ఇకపోతే చాలామంది అర్హులు కార్డులకోసం గత దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రజల సుదీర్ఘ ఎదురుచూపులకు తెరపడనుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో కొత్త రేషన్‌కార్డులు రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పౌరసరఫరాలశాఖ అనేక వడపోతల అనంతరం జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఏ చిన్న పథకం పొందాలన్నా ముందుగా అడిగేది రేషన్‌కార్డే. పేదలకు గుర్తింపు కార్డుగా మారిన రేషన్ కార్డులను దాదాపు దశాబ్దకాలం పాటు కేసీఆర్ సర్కార్ అందజేయలేదు. ఎప్పుడు అడిగినా ఇదిగో, అదిగో అంటూ కాలం వెళ్లదీసారు. తప్ప...తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారే ఒక్కసారి కూడా పూర్తిస్థాయిలో పేదలకు రేషన్‌కార్డులు అందలేదు. అన్ని అర్హతలు ఉండి కూడా రేషన్‌కార్డు లేక ఎందరో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఆఖరికి ఆస్పత్రుల్లో చికిత్స పొందడానికి కూడా రేషన్‌కార్డే ప్రమాణికంగా ఉండటంతో పేదప్రజలు రేషన్ కార్డుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ పేదల నిరీక్షణ ఫలించింది. కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులను అందజేస్తోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకురానున్న ఐదు గ్యారెంటీలు అమలు చేయాలంటే ముందుగా అర్హులను గుర్తించాలి. ఆవిధమైన అర్హుల గుర్తింపు కోసమే ముందుగా రేషన్‌కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోంది. ఇటీవలే నిర్వహించిన ఇంటింటి సర్వేతోపాటు... ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం వివరాలు సేకరించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులకు అర్హమైనవిగా గుర్తించారు. ఈ జాబితాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించి ఈనెల 20 నుంచి 24 వరకు గ్రామసభలు, బస్తీ సభలు నిర్వహించనున్నారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారు చేయనున్నారు. జిల్లా కలెక్టర్లు ఖరారు చేసిన జాబితా ప్రకారం పౌరసరఫరాల శాఖ కార్డులను మంజూరు చేయనుంది. జనవరి 26వ తేదీ నుంచి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదుగ్యారెంటీలైన ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, ఫీజు రియింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డే ఆధారం. అందుకే రేషన్‌కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించగా....ఇప్పుడు మాత్రం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వే నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కావాలన్నవారి వివరాలు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయించుకునేవారి వివరాలను వడబోశారు. అన్ని అర్హతలు పరిశీలించిన తర్వాత 6,68,309 కుటుంబాలకు కొత్త కార్డులు అందజేయాలని నిర్ణయించారు. గ్రామసభల అనంతరం కొత్త కార్డులు జారీ చేయనున్నారు. హైదరాబాద్‌లోనే అత్యధికంగా 83 వేల285 మంది అర్హులు ఉండగా...వనపర్తి జిల్లాలో అత్యల్పంగా 6 వేల647 కుటుంబాలు ఉన్నాయి. ప్రస్తుతానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన లేఖలనే కార్డులుగా అందజేస్తారు. కొంతకాలం తర్వాత పాతవారికి, కొత్తవారికి కలిపి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. అయితే ఎప్పటికైనా అర్హులను గుర్తించడం ముఖ్యం. అర్హులకే బియ్యం లేదా ఇతర పథకాలు అందాలి. అలాగే బియ్యం ధరలను కనీసం పది రూపాయలైనా చేయాల్సిందే.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

## జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్ ప్రక్రియ

## కొత్త రేషన్ కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు

**హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల పక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక పక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వేలో, జీహెచ్ఎంసీ పరిధిలో 22 లక్షల కుటుంబాల వివరాలను సేకరించింది. ఈ సర్వే అనంతరం కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇందులో 83,285 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గుర్తించారు.

G9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ప్రతాప్ నగర్‌లో ప్రభుత్వ స్థలంలో సామాజిక భవనం

**హైదరాబాద్,జనవరి18(తెలంగాణ వీణ):**

ప్రతాప్ నగర్‌లో ప్రభుత్వ స్థలంలో సామాజిక భవనం త్వరలో నిర్మిస్తామని మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. శనివారం ప్రతాప్‌నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా సామాజిక భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరలో రూ. 50 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. దానికి సంబంధించిన డిజైన్లను తయారు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. స్థానికుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన సమస్యలను తెలుసుకున్నారు. ప్రతాప్ నగర్‌లో నాలుగు గల్లీల్లో కొత్త రహదారులు అవసరమని వారికి స్థానికులు విన్నవించారు. అన్ని రకాల అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ యాదవ్, కాలనీ అధ్యక్షులు బి. మల్లేశ్ యాదవ్, కాలనీ నాయకులు ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా కొలిక్కిరాని మంచు కుటుంబం వివాదాలు

## తాజాగా విష్ణును ఉద్దేశిస్తూ మనోజ్ ఆసక్తికర ట్వీట్

**హైదరాబాద్, జనవరి 18(తెలంగాణ వీణ):**

మంచు కుటుంబంలో వివాదాల ఎపిసోడ్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే కేసుల పరంపరం కొనసాగుతుండగా.. తాజాగా మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. వివాదానికి ఎండ్ కార్డ్ వేసేలా ఈ ట్వీట్ ఉంది. చర్చలకు అన్న విష్ణును ఆహ్వానిస్తూ మనోజ్ ట్వీట్ చేశాడు. 'రండి ఇద్దరు కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను. ఏ ప్లేస్‌కైనా వస్తాను. ఎవరినో అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం లేదు. మన వద్ద ఉన్న సమస్యకు ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం.' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. ఇక శుక్రవారం నాడు ఒక ట్వీట్ చేసిన మనోజ్.. అందులో షాకింగ్ కామెంట్స్ చేశాడు. "కన్నప్పలో రెబల్ స్టార్ కృష్ణం రాజు మాదిరిగా సింహం అవ్వాలని ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది. ఈ విషయం నువ్వు ఇదే జన్మలో తెలుసుకుంటావ్' అని పోస్ట్ చేసిన మనోజ్.. ఆ పోస్టుకు విష్ణును ట్యాగ్ చేశాడు.



# అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో నిందితుడి గుర్తింపు

**హైదరాబాద్, జనవరి 18(తెలంగాణ వీణ):**

హైదరాబాద్‌లో కాల్పులకు తెగబడ్డ నిందితుడిని మనీశ్‌గా గుర్తించారు. ఇతడు బీహార్ రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. మనీష్‌తో బీహార్ రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు జతకట్టాడు. వారం రోజుల క్రితం నిందితుల చోరీలు మొదలు పెట్టారు. ఛత్తీస్‌గడ్‌లో వారం రోజుల క్రితం ఏటీఎం సిబ్బందిని బెదిరించి రూ. 70 లక్షల రూపాయలు మనీష్ అండ్ కో కాజేశారు. అనంతరం గురువారం (జనవరి 16) బీదర్‌లో ఏటీఎం సెక్యూరిటీ గార్డ్‌ను హత్య చేసి రూ.93 లక్షలు మనీశ్ ఎత్తుకెళ్లాడు. బీదర్ నుంచి హైదరాబాద్ వచ్చిన మనీశ్.. అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపాడు. ఇప్పటికే మనీశ్‌పై బీహార్ ప్రభుత్వం రివార్డు ప్రకటించింది. గతంలోనూ మనీష్‌పై మర్డర్, దోపిడి కేసులు ఉన్నాయి. గతంలో కేసులు నమోదైనప్పుడు మనీష్ బార్డర్ దాటి నేపాల్ పారిపోయాడు. కేసుల తీవ్రత తగ్గాక ఇండియాకు వచ్చి మళ్లీ దోపిడీలకు పాల్పడుతున్నాడు మనీశ్. మనీశ్‌ను పట్టుకునేందుకు నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తెలంగాణ, బీహార్, కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో మనీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్ వెళ్లిన నిందితులు అక్కడ బట్టలు, బ్యాగులు కొనుగోలు చేశారు. తిరుమలగిరి వద్ద ఓ నిర్మానుశ్య ప్రదేశంలో బట్టలు, బ్యాగులు మార్చుకున్నారు. తిరుమలగిరిలో బ్యాగులను నిందితులు వదిలేశారు. ట్రాలీ బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. సుచిత్ర వైపు నిందితులు పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ట్రాలీబ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. దాదాపు పది బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఖచ్చితంగా కేసును చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.




# మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

## మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్

## ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం

**హైదరాబాద్, జనవరి 18(తెలంగాణ వీణ):**




రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ - సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు.

# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

**హైదరాబాద్: జనవరి 18 (తెలంగాణ వీణ):**

తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

# 108లో సీపీఆర్ చేసి శిశువు ప్రాణాలను కాపాడిన సిబ్బంది

**మెదక్, జనవరి 18 (తెలంగాణ వీణ):**

ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్యుల సలహాలు అక్షరాల నిజమని నిరూపించారు 108 సిబ్బంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశుశుకు శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. వైద్యుల సూచన మేరకు వెంటనే చిన్నారిని 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా చిన్నారి గుండె ఆగిపోయింది. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఆ చిన్నారికి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆ చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకుంటుంది. సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బందిని చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంసించారు.




# రెండు ప్రైవేటు బస్సులు ఢీ ఇద్దరు దుర్మరణం

**సూర్యాపేట, జనవరి 18(తెలంగాణ వీణ):**

శనివారం తెల్లవారు జామున హైదరాబాద్- విజవాడ జాతీయ రహదారిపై సూర్యాపేటలోని ఎస్వీ కాలేజీ సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రెండు బస్సులు గుంటూరు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ప్రమాదం జరిగిందని వెల్లడించారు. వెనుక నుంచి వేగంగా దూసుకొొచ్చిన బస్సు అదుపుతప్పి ముందున్న మరో బస్సును ఢీకొట్టింది. దీంతో అందులో ఉన్న క్లీనర్ ఎగిరి బయటపడ్డాడని, అతనిపై నుంచి బస్సు వెళ్లడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడని తెలిపారు. మరో వ్యక్తి గుండెపోటుతో మరణించాడని చెప్పారు. కాగా, అతివేగం, దట్టంగా అలముకున్న పొగమంచుతో ముందు వాహనాలు కనిపించకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉండొొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ఫేవరేట్ పాకిస్తాన్..!



## సునీల్ గవాస్కర్ జోష్యం..!

ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఐసీసీ ఈవెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగనుండగా.. పాకిస్తాన్, దుబాయి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. టీమిండియా మ్యాచులన్నీ దుబాయిలో జరునుండగా.. మిగతా మ్యాచులన్నీ పాక్‌లో జరుగనున్నాయి. టోర్నీలో ఎనిమిది జట్లు బరిలోకి దిగనున్నాయి. టోర్నీలో ఏ జట్టు గెలుస్తుందో టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ జోష్యం చెప్పారు. చాంపియన్స్ ట్రోఫీలో జట్ల మధ్య పోరు ఉంటుందని.. అయితే, పాక్‌కు మాత్రమే గెలిచే అవకాశాలున్నాయని.. హాట్ ఫేవరేట్ ట్యాగ్‌ను ఆతిథ్య జట్టుకే ఇవ్వాలని టీమిండియా దిగ్గజం పేర్కొన్నారు.మొహమ్మద్ రిజ్వాన్ నేతృత్వంలోని జట్టు రావల్పిండిలో బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనున్నది. 2023 వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైన పాకిస్తాన్.. ఇటీవల ఐసీసీ టోర్నీలో ఘోరంగా విఫలమైంది. గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశ నుంచే ఇంటిబాట పట్టింది. అయినా.. పాక్ సొంత గడ్డపై రాణించి టైటిల్ వేటలో ప్రత్యర్థులను సవాల్ చేయగలదని గవాస్కర్ పేర్కొన్నారు. సొంత గడ్డపై ఏ పరిస్థితుల్లో ఏ జట్టునైనా ఓడించడం అంత సులువైన విషయం కాదన్నారు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ భారత్ ఓడిపోయిందని.. అంతకు ముందు వరుస మ్యాచుల్లో గెలిచిన విషయాన్ని గవాస్కర్ గుర్తు చేశారు. ప్రస్తుతం పాక్‌కు అలాంటి అవకాశాలే ఉన్నాయన్న ఆయన.. అందుకే రాబోయే టోర్నమెంట్‌లో పాక్ ఫేవరేట్ జట్టుగా నిలుస్తుందని తాను భావిస్తున్నాన్నారు.

## భారత్-ఇంగ్లాండ్ టీ20 సిరీస్..

## కోల్‌కతాకు చేరిన జట్లు..


జనవరి 22 నుంచి భారత్-ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ ప్రారంభం కానున్నది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ జరుగనున్నది. ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు శనివారం కోల్‌కతా కు చేరుకున్నాయి. మూడు సంవత్సరాల తర్వాత చారిత్రాత్మక ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టీ20 మ్యాచ్ జరుగుతోంది. ఈ ఫార్మాట్‌లో ఇంగ్లాండ్ పై భారత్ రికార్డు అద్భుతంగా ఉన్నది. రెండు జట్ల మధ్య మొత్తం 24 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత జట్టు 13 మ్యాచ్‌లను గెలిచింది. మరో 11 మ్యాచుల్లో ఓడిపోయింది.

### కోల్‌కతాకు చేరిన ఇంగ్లాండ్ జట్టు..

సౌతాఫ్రికాలో జరిగిన ఎస్ఏ 20 లీగ్‌లో పాల్గొన్న ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ నేరుగా భారత్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత జోస్ బట్లర్ నేతృత్వంలోని మిగతా బృందం సాయంత్రం దుబాయి మీదుగా కోల్‌కతాకు చేరుకుంది. ఆ తర్వాత టీమిండియా ఆటగాళ్లు సైతం కోల్‌కతాకు చేరారు. నితీశ్ కుమార్‌రెడ్డి, రింకు సింగ్ సాయంత్రం 4.30 గంటలకు చేరుకున్నారు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ చేరగా.. ఆ తర్వాత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు మిగతా ఆటగాళ్లు సాయంత్రానికి చేరారు.

### ఆలస్యంగా షమీ, పాండ్యా..

దాదాపు దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇస్తున్న మహ్మద్ షమీ మరింత ఆలస్యంగా కోల్‌కతాకు చేరుకోనున్నట్లు సమాచారం. పాండ్యా సైతం ఆలస్యంగా జట్టుతో చేరనున్నాడు. మ్యాచ్‌కు ముందు రెండు జట్లు మూడు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటాయి. ఈ నెల 22న తొలి టీ20 మ్యాచ్, రెండో టీ20 ఈ నెల 25న చెన్నైలో, మూడో టీ20 ఈ నెల 28న రాజ్‌కోట్‌లో జరుగనున్నది. నాలుగో మ్యాచ్ జనవరి 31న పుణేలో, చివరిదైన ఐదో టీ20 ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరుగుతుంది.



# రంజీల్లో ఆడతారా..?

## టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

## ఏం చెప్పాడంటే..?



ఆదేశాల మేరకు రంజీ ల్లో ఆడనున్నట్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ముంబయి-జమ్మూ కశ్మీర్ జట్ల మధ్య జరిగే రంజీ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. అయితే, అంతర్జాతీయ క్యాలెండర్‌లోని బిజీ షెడ్యూల్ కారణంగా స్టార్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సమయం దొరకడం కష్టమని తెలిపాడు. దేశీయ రెడ్‌బాల్ టోర్నీలను ఏ క్రికెటర్ తేలిగ్గా తీసుకోరని రోహిత్ పేర్కొన్నాడు. చాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు శనివారం బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి రోహిత్ మీడియా ముందుకు వచ్చాడు.ఈ సందర్భంగా రంజీ ట్రోఫీలో ఆడతారా? అన్న ప్రశ్నకు రోహిత్ సానుకూలంగా స్పందించాడు. గత ఆరేడు సంవత్సరాలుగా క్యాలెండర్‌ను పరిశీలిస్తే తాము 45 రోజులుగా ఇంట్లో కూర్చోలేదని చెప్పాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే అంతర్జాతీయ మ్యాచులు లేనప్పుడు మాత్రమే విశ్రాంతి దొరికేదని తెలిపాడు. డొమెస్టిక్ సీజన్ అక్టోబర్‌లో ప్రారంభమై.. మార్చి వరకు కొనసాగుతుందని.. జాతీయ జట్టు తరఫున అన్ని ఫార్మాట్లలో ఆడని ఆటగాళ్లు దేశీయ క్రికెట్ ఆడొచ్చని చెప్పాడు. తన గురించి చెప్పాల్సి వస్తే.. తాను 2019 నుంచి క్రమం తప్పకుండా టెస్ట్ క్రికెట్‌ను ఆడుతూ వచ్చానని టీమిండియా కెప్టెన్ తెలిపాడు.ఈ పరిస్థితుల్లో చాలా తక్కువ సమయం ఉంటుందని.. అంతర్జాతీయ క్రికెట్‌ను క్రమం తప్పకుండా ఆడుతున్న సమయంలో తమని తాము రిఫ్రెష్ చేసుకోవడం కొంత సమయం అవసరమని అభిప్రాయపడ్డాడు. దేశీయ క్రికెట్‌ని ఎవరూ తక్కువగా తీసుకోవడం లేదని స్పష్టం చేశాడు. ఇదిలా ఉండగా.. 37 ఏళ్ల రోహిత్ శర్మ ఇటీవల టెస్టుల్లో పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్నాడు. చివరి 15 టెస్ట్ ఇన్నింగ్స్‌లో ఒకే ఒక అర్ధ సెంచరీ చేసిన రోహిత్.. ఈ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించేందుకు నిరాకరించాడు. మంగళవారం వాంఖడే స్టేడియంలో ముంబయి జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేశాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. విమర్శల నేపథ్యంలో చివరిదైన సిడ్నీ టెస్టుకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే.

# ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే..

## ఫాస్ట్ బౌలర్ బుమ్రా దూరం.. షమీకి ఛాన్స్..!

వచ్చే నెల ఇంగ్లాండ్ తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత జట్టును శనివారం బీసీసీఐ ప్రకటించింది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే వన్డే సిరీస్‌లో సెలక్షన్ కమిటీ కేఎల్ రాహుల్ (%ఖూ =ఖుష్ట్రబశ్రీ%) కు జట్టులో చోటు కల్పించింది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత టీ20ల్లోకి ఎంట్రీ ఇవ్వనున్న ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ కి వన్డే జట్టులోనూ అవకాశం ఇచ్చింది. జనవరి 22 నుంచి భారత్-ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ జరుగనున్నది. సూర్యకుమార్ యాదవ్ టీమిండియాను నడిపించనున్నాడు.

### బుమ్రా ఆడేది కష్టమే..?


ఇక వన్డే సిరీస్‌కు రోహిత్ శర్మ నాయకత్వం వహిస్తాడు. వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచులకు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. అయితే, ఇప్పటి వరకు మూడు వన్డేలో ఆడడం విషయంలోనూ స్పష్టత లేదు. జట్టును ప్రకటించే సమయంలో సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ సైతం చాంపియన్స్ ట్రోఫీ వరకు జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌గా ఉంటాడని ఆశిస్తున్నామన్నారు. బుమ్రా ఫిట్‌గా లేకపోతే.. అతని స్థానంలో హర్షిత్ రాణా అందుబాటులో ఉంటాడు. ఇక హైదరబాదీ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు 15 మంది సభ్యుల జట్టులో చోటు దక్కలేదు. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు సైతం ఎంపిక చేయని విషయం తెలిసిందే. ఇక ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు తొలిసారిగా వన్డే జట్టులో అవకాశం లభించింది.

### వైస్ కెప్టెన్‌గా శుభ్‌మాన్ గిల్..

ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో రోహిత్ కెప్టెన్‌గా, శుభ్‌మాన్ గిల్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లాండ్‌తో వన్డేల్లో హిట్‌మ్యాన్‌తో కలిసి వన్డేల్లో విరాట్ సైతం ఆడనున్నాడు. ఇద్దరు దాదాపు ఆరు నెలల విరామం తర్వాత ఇద్దరూ ఈ ఫార్మాట్‌లో ఆడనుండడం గమనార్హం. గతంలో భారత జట్టు శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడింది. ఈ సిరీస్‌లో ఆతిథ్య జట్టు టీమ్ ఇండియాను 2-0తో ఓడించిన విషయం తెలిసిందే. శ్రీలంకతో సిరీస్‌కు రోహిత్, కోహ్లీకి విశ్రాంతి ఇచ్చారు.

### నలుగురు స్పిన్నర్లకు చోటు

ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో నలుగురు స్పిన్నర్లకు సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లను ఎంపిక చేసింది. టీ20 సిరీస్ కోసం టీమ్ ఇండియా వైస్ కెప్టెన్‌గా అక్షర్‌ను నియమించిన విషయం తెలిసిందే. కుల్దీప్ యాదవ్ దాదాపు నాలుగు నెలల తర్వాత మళ్లీ టీమిండియాతో చేరాడు. గత ఏడాది అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో గాయపడ్డ విషయం తెలిసిందే. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో పునరాగమనం చేసేందుకు రెడీ అయ్యాడు.



### ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఇలా..

ఇంగ్లాండ్‌తో స్వదేశంలో భారత జట్టు మూడు వన్డేలు ఆడుతుంది. అంతకు ముందు ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో తలపడుతుంది. తొలి వన్డే ఫిబ్రవరి 6న నాగ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక రెండో వన్డే ఫిబ్రవరి 9న ఆదివారం కటక్‌లో ఉంటుంది. ఇంక మూడో వన్డే ఫిబ్రవరి 12న బుధవారం అహ్మదాబాద్ వేదిక జరుగుతుంది.

# క్షమించండి సార్..

## సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.

## జేసీ ప్రభాకర్ రెడ్డిపై మాధవి లత ఫిర్యాదు

సినిమా రంగంలో ఉన్న మహిళలపై అనుచితంగా మాట్లాడిన టీడీపీ నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సినీ నటి మాధవి లత కోరారు. ఈ మేరకు శనివారం 'మా' అసోసియేషన్ ట్రెజరర్ శివ బాలాజీకి ఫిర్యాదును అందజేశారు. సినీరంగంలోని మహిళలపై జరుగుతున్న వ్యక్తిత్వ హననం చేస్తూ సినిమా వారిపై ఆరోపణలు చేయడం కరెక్టు కాదంటూ పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్‌తో పాటు మానవహక్కుల సంఘానికి, పోలీసులకు, ఫిల్మ్ ఇండస్ట్రీకి ఫిర్యాదు చేశాను. ఎవరూ స్పందించలేదు. అందుకే 'మా' కు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. న్యాయం కోసం పోరాడుతానంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.



## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసిన మంచు మనోజ్

కుటుంబ వివాదాల నేపథ్యంలో నటుడు మంచు మనోజ్ శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ని కలిశారు. ఆస్తుల విషయంలో నటుడు మోహన్ బాబు ఫ్యామిలీలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలోనే ఒకరిపై మరోకరు ఫిర్యాదులు కూడా ఇచ్చారు. అయితే మనోజ్‌పై తన తండ్రి మంచు మోహన్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు హాజరయ్యాడు మనోజ్. ఈ విచారణలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల గురించి మనోజ్ వివరించాడు. జల్‌పల్లిలోని తన నివాసాన్ని కొందరు ఆక్రమించుకున్నారని.. తన ఆస్తుల్లో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని కోరుతూ.. కొన్ని రోజుల క్రితం మోహన్ బాబు జిల్లా మేజిస్ట్రేట్‌ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే మోహన్ బాబు ఫిర్యాదు మేరకు జల్‌పల్లిలో నివాసం ఉంటున్న మనోజ్‌కు కలెక్టర్ నోటీసులు పంపించారు. దీంతో ఈ ఫిర్యాదుకు సంబంధించి కలెక్టర్ ముందు విచారణకు హాజరు అయ్యాడు మనోజ్.



## థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ది కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.



## సీనియర్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్‌కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించానున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.



## నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ



నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone